ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 28.09.2026 సమయం:1 8.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వం లో హైదరాబాద్‌లోని బిఆర్‌కే భవన్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చే స్తూ కాంగ్రెస్ పార్టీ ర్యాలీ చేపట్టింది.

2. రాజ్యాంగ వ్యవస్థలను బెదిరిస్తూ ప్రతిపక్షాలను అణగదొక్కడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బిజేపీ ఆరోపించింది.

3. బులెట్ రైలు ప్రాజెక్టు కోసం ప్రభుత్వ, ప్రైవేట్ భూములను వదిలేసి , పేద రైతుల భూములను రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా లాక్కుంటోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు.

4. 2026 ఆసియా క్రీడల్లో మహిళల 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో రజత పతకం సాధించిన హైదరాబాద్ షూటర్ ఈషా సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.

5. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుండి నాలుగు డిగ్రీలు పెరిగాయని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపింది.

**BHATTI:**

హైదరాబాద్‌లోని బిఆర్‌కే భవన్‌లో భారీ కాంగ్రెస్ నిరసనకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వం వహించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని

డిమాండ్ చేశారు. ఓట్ల దొంగతనంపై రాహుల్ గాంధీ చేసిన హెచ్చరికలు నిజమయ్యాయని స్పష్టం చేశారు. రాజ్యాంగ ప్ర తి చేతిలో పట్టుకుని మెమోరాండం సమర్పించిన భట్టి , పౌరుల ఓటు హక్కును పరిరక్షించడానికి ప్రజాస్వామ్య శక్తులన్నీ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**DESK**

**PROTEST:**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర పరిశీలన ( SIR)లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ , ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రి పొన్నం ప్రభాకర్, దానం నాగేందర్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ విగ్రహం నుండి ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం , ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**డెస్క్**

**CONGRESS RALLY:**

రాజ్యాంగ వ్యవస్థలను బెదిరిస్తూ ప్రతిపక్షాలను అణగదొక్కడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బిజేపీ ఆరోపించింది. నెక్లెస్ రోడ్డులో ఎలక్షన్ కమిషన్‌పై కాంగ్రెస్ చేపట్టిన ర్యాలీని బిజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్ ఖండిం చారు. కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతో ఇటువంటి ర్యాలీలు చేపడుతోందని అన్నారు . రాజ్యాంగబద్ధమైన సంస్థలను బెదిరిస్తూ, ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం విపక్షాలను అణచివేస్తోందని ఆయన ఆరోపించారు.

**DESK**

**BJP VP:**

రాబోయే రాష్ట్ర ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌పై ముందస్తు నెపంతో ఆరోపణలు చేస్తోందని మాజీ ఎంపీ , బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. ఈ సీఈసీ పరిధిలోనే ఎన్నికలు జరిగి హిమాచల్

ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ , ఆయన రాజీనామాను డిమాండ్ చేయడానికి ముందు ఆయా ప్రభుత్వాలకు రాజీనామా చేయాలని ఆయన సవాల్ విసిరారు.

డెస్క్

**దానం నాగేందర్:**

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ నెక్లెస్ రోడ్డులో జరిగిన కాంగ్రెస్ నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్ , రాబోయే ఖైరతాబాద్ ఉపఎన్నికలో ఘనవిజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**డెస్క్**

**KTR:**

బులెట్ రైలు ప్రాజెక్టుకు భూములు కోల్పోతున్న బహదూర్‌గూడ రైతులతో బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారకరామారావు ఈరోజు తెలంగాణ భవన్‌లో సమావేశమయ్యారు. 420 హామీలను విస్మరించిన నేతలను కాకుండా రైతులను వేధిస్తున్న పోలీసుల తీరును విమర్శించారు. ప్రభుత్వ విమానాశ్రయ భూమి , కీలక నాయకుల ప్రైవేట్ భూములను వదిలేసి , కమిషన్ల కోసం పేద రైతుల భూములను రేవంత్ రెడ్డి లాక్కుంటున్నారని ఆరోపించారు. ఏడాదిలో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేస్తూ... సుప్రీంకోర్టు వరకు రైతులకు న్యాయపోరాటంలో మద్దతు ఇస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

**DESK**

**CONGRATS:**

జపాన్‌లో జరుగుతున్న 2026 ఆసియా క్రీడల్లో మహిళల 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో రజత పతకం సాధించిన హైదరాబాద్ షూటర్ ఈషా సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఐదు షూట్-ఆఫ్స్ ల ద్వారా ఆమె చూపిన పోరాట పటిమను

ప్రశంసించిన ఆయన , అంతర్జాతీయ వేదికలపై తెలంగాణ ప్రతిష్టను పెంచుతూ మరి న్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

**DESK**

**ఎల్ నినో:**

ఎల్ నినో ప్రభావంతో తెలంగాణలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుండి నాలుగు డిగ్రీలు పెరిగాయి. నిజామాబాద్ , మహబూబ్‌నగర్‌లలో గరిష్ఠ ఉష్ణోగ్రత 35 డిగ్రీల సెల్సియస్‌కు , ఖమ్మంలో 34 డిగ్రీల సెల్సియస్‌కు చేరింది. హైదరాబాద్‌లో సాధారణ ఉష్ణోగ్రత 31.8 డిగ్రీలు ఉండగా, ప్రస్తుతం 34 డిగ్రీలు నమోదైంది. రాబోయే రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరో రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**డెస్క్**

**TPCC:**

యువ నాయకులు ప్రజల్లో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. గాంధీ భవన్‌లో జరిగిన యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో మహేష్ కుమార్ మాట్లాడుతూ... కష్టపడి పనిచేస్తే రాజకీయ అవకాశాలు వస్తాయని పే ర్కొన్నారు. ప్రముఖ నేతలను తీర్చిదిద్దడంలో యూత్ కాంగ్రెస్ చారిత్రాత్మక పాత్రని గుర్తు చేశారు.

**DESK**

**SCHOOLS:**

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. 24 గంటల పనివేళలు , కఠినమైన గడువులు , వారపు పురోగతి సమీక్షలు , నిరంతర సిసిటివి నిఘాను ఆయన తప్పనిసరి చేశారు. మంజూరైన 87 నియోజకవర్గాల్లో 70 నియోజకవర్గాల్లో పనులు వేగంగా జరుగుతున్నాయని, గడువులోగా నిర్మాణాలు పూర్తవుతాయని అధికారులు స్పష్టం చేశారు.

డెస్క్

**KRMB:**

అక్టోబర్ 1న నిర్వహించాల్సిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశాన్ని వాయిదా వేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. అదే రోజు ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనున్న నేపథ్యంలో ఈ మేరకు బోర్డు సమావేశాన్ని వాయిదా వేయాలని కోరింది.

డెస్క్

**SC MDR:**

వచ్చే నెల నుంచి అమలులోకి రానున్న 2 వేల రూపాయల కంటే ఎక్కువ విలువైన నిర్దిష్ట యుపిఐ లావాదేవీలపై వ్యాపారి తగ్గింపు రేటు విధిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇది సాంకేతిక అంశమని పేర్కొంటూ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత నేతృత్వంలోని ధర్మాసనం 96 శాతం వినియోగదారులపై దీని ప్రభావం ఉండదని తెలిపింది. ఈ విషయం పై కేంద్రం, ఆర్‌బిఐ సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.

**DESK**

**SC MBBS:**

రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా తెలంగాణలో లోకల్ రిజర్వేషన్ పొందడానికి ఎంబీబీఎస్ అర్హత పరీక్షకు ముందు నాలుగు సంవత్సరాల నిరంతర చదువు నిబంధన తప్పనిసరి అని సుప్రీంకోర్టు పేర్కొంది. జస్టిస్ బి.ఆర్. గవాయ్ ధర్మాసనం ఇచ్చిన పూర్వపు తీర్పును గుర్తుచేస్తూ, జస్టిస్ పి.ఎస్. నరసింహ ధర్మాసనం ఈ నిబంధనను సవాలు చేస్తూ జెల్లా అంకిత దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టి వేసింది. తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వును సుప్రీంకోర్టు సమర్థించింది.

**DESK**

**MEDAK:**

ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించే ప్రత్యామ్నాయ పంటలపై రైతులు మొగ్గు చూపాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ రైతులకు సూచించారు. కౌడిపల్లి మండలం, ముత్రాజ్ పల్లిలో

ఉద్యాన పంటల క్షేత్రాలను సందర్శించిన కలెక్టర్... సంప్రదాయ వరి సాగును వదిలి పాలీహౌస్ లో 20 గుంటలలో కూరగాయలను సాగు చేస్తున్నారని తెలిపారు.

**PTC, MDK**

**BRS:**

రాజన్న సిరిసిల్ల ముదిరాజ్ సంక్షేమ సంఘం నాయకులు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావును  కలిశారు. ఇటీవల నిర్వహించిన 'ముదిరాజ్ సింహగర్జన' సభ విజయవంతం కావడం పట్ల వారిని అభినందించిన కేటీఆర్ , ముదిరాజులను బీసీ-డీ నుండి బీసీ-ఏకి మారుస్తామన్న హామీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

DESK

**KARIMNAGAR:**

కరీంనగర్ నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో అధికారులు తప్పిదాలకు ఆస్కారం లేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ఈనెల 30న ముఖ్యమంత్రి కరీంనగర్ జిల్లా పర్యటన నేపథ్యంలో ముఖ్యమంత్రి కార్యాలయ సెక్యూరిటీ అధికారులు, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి హెలిప్యాడ్  , నూతన కలెక్టరేట్ భవనం , కలెక్టరేట్ పరిసరాలను తనిఖీ చేశారు.

**PTC, KMN**

**YADADRI:**

SIR  వివాదంపై బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భువనగిరిలో నిరసన చేపట్టారు. డీసీసీ అధ్యక్షుడు        , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.

**PTC, YB**

**SIRCILLA:**

రేపు ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా , రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం, దమ్మన్నపేట ప్రభుత్వ పాఠశాలలో వినూత్నంగా అవగాహన కల్పించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సంపత్ కుమార్ , బయాలజీ నిపుణుడు కొమురయ్య ఆధ్వర్యంలో గుండె పనితీరును విద్యార్థులకు సులభంగా అర్థం చేసుకునేలా 12x15 అడుగుల భారీ గుండె చిత్రాన్ని వేశారు.

PTC, RS

**MULUGU**

ములుగు జిల్లా, తాడ్వాయి మండలం , మేడారంలో జరిగే సమ్మక్క-సారలమ్మ మినీ జాతర తేదీలు ఖరారయ్యాయి. మేడారంలోని 'పూజారుల సంఘం' సభ్యులు మినీ జాతర నిర్వహణ తేదీలను అధికారికంగా ప్రకటించారు.

PTC, MLG

**MAHABUBABAD:**

మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం , జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి ఎంపిక క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

PTC, MBBD



**BJP CONDEMNS:** Condemning Congress's rally against the Election Commission at Necklace Road, BJP Telangana Chief Spokesperson NV Subhash described it as a reflection of political bankruptcy and fear of defeat. He accused the Revanth Reddy government of suppressing opposition while threatening constitutional bodies and failing to deliver on its electoral guarantees. Desk 5

**KTR:** At Telangana Bhavan in Hyderabad, BRS Working President K Taraka Ramarao met with farmers from Bahadurguda losing lands to the Bullet Train project. Criticizing the police for harassing farmers instead of targeting leaders who failed to deliver on 420 promises, KTR accused Revanth Reddy of taking poor farmers' lands for commissions while ignoring government airport land or

private lands of key politicians. Expressing confidence in KCR's return within a year, he promised legal support up to the Supreme Court. Desk 7

**SC-MDR:** The Supreme Court refused to stay the Centre's decision imposing a Merchant Discount Rate on specified UPI transactions exceeding ₹2,000, set to take effect next month. Observing the issue as technical, a bench led by CJI Surya Kant sought responses from the Centre and RBI while noting 96% of users remain exempt. Desk 4

**BHATTI:** Leading a massive Congress protest at BRK Bhavan in Hyderabad, Deputy Chief Minister Bhatti Vikramarka demanded Chief Election Commissioner Gyanesh Kumar's resignation, asserting that Rahul Gandhi's warnings on vote theft were proven true. Carrying a Constitution copy, he submitted a memorandum and urged all democratic forces to protect citizens' voting rights. Desk 5

**SC-MBBS:** The Supreme Court reaffirmed that a four-year continuous study rule in Telangana prior to the MBBS qualifying exam is mandatory to claim local reservation, in accordance with the Presidential Order. Reiterating a previous ruling by Justice BR Gavai's bench, Justice PS Narasimha's bench dismissed Jella Ankitha's petition challenging the rule as arbitrary, upholding the Telangana government's order. Desk 6



**EL NINO:** Temperatures in Telangana are rising three to four degrees above normal due to El Niño, with maximums reaching 35°C in Nizamabad and Mahabubnagar and 34°C in Khammam. Hyderabad recorded 34°C compared to its 31.8°C normal, with the meteorological department forecasting an additional two-degree increase over the next two days. Desk 5

**PROTEST:** Congress leaders staged a protest along Necklace Road in Hyderabad, demanding the resignation of Chief Election Commissioner Gyanesh Kumar over alleged flaws in the Special Intensive Revision (SIR) of voter lists. Led by TPCC President Mahesh Kumar Goud, Minister Ponnam Prabhakar, and Danam Nagender, the leaders rallied from the Indira Gandhi statue to the Election Commission office, shouting slogans against the Union government and the Election Commission. Desk (Taken in Midday Bulletin) 7

**KRMB:** The Telangana government requested postponing the Krishna River Management Board (KRMB) meeting scheduled for October 1 due to a state cabinet meeting fixed for the same day under the Chief Minister. Irrigation Department Engineer-in-Chief Ramesh Babu officially wrote to the KRMB

Chairman, requesting a new date as senior officials would be occupied with crucial administrative discussions at the cabinet meeting. Desk 6

**DANAM NAGENDER:** Participating in a Congress protest at Necklace Road demanding Chief Election Commissioner Gyanesh Kumar's resignation, MLA Danam Nagender expressed confidence in a grand victory in the upcoming Khairatabad by-election. He accused the BJP of vote theft through the Election Commission, alleging Union Minister Kishan Reddy won the MP election via vote fraud, while urging the Supreme Court to take suo motu action against the CEC. Desk 6

**TPCC**: Addressing a Youth Congress executive meeting at Gandhi Bhavan, TPCC President Mahesh Kumar Goud urged youth leaders to stay active among the public and promote government welfare schemes. Highlighting that hard work brings political opportunities, he noted Youth Congress's historic role in producing prominent leaders and promised priority for youth in local body elections. Desk 5



**YADADRI** : In Yadadri Bhuvanagiri district, Congress leaders led a protest demanding Chief Election Commissioner Gyanesh Kumar's resignation over the SIR controversy. Alair MLA and DCC President Birla Ailaiah alongside Bhuvanagiri MLA Kumbham Anil Kumar Reddy led a rally from Ambedkar Chowrastha to the Collectorate, submitting a representation to the Collector after demonstrating outside. PTC/YB 6

**CONGRATS:** Telangana Chief Minister A. Revanth Reddy congratulated Hyderabad shooter Esha Singh on winning the silver medal in the women's 25m pistol individual event at the 2026 Asian Games in Japan. Praising her composure through five shoot-offs, he commended her fight, wishing her continued success in elevating Telangana's prestige on global stages. Desk 5

**MEDAK:** Medak District Collector Pratima Singh urged farmers to adopt alternative crops like polyhouse vegetables and oil palm to overcome El Niño challenges and ensure steady income. Visiting Muthrajpally in Kowdipally mandal, she inspected a successful European cucumber polyhouse, released pollinating insects in an oil palm plantation, and examined MIDH farm ponds. PTC/MDK 5

**JANGAON**:Jangaon District Collector Sandeep Kumar Jha inspected the Social Welfare Girls' Gurukul School in Palakurthi alongside RDO Kiran Prakash, dismissing social media rumors of students being bitten by rats as baseless after physical verification. He ordered the Panchayat Secretary to maintain cleanliness,

instructed officials to serve fresh, nutritious food, and restricted unauthorized entry into the school campus. PTC/JGN 6

**KARIMNAGAR**: Ahead of Chief Minister A. Revanth Reddy's visit on September 30 to inaugurate Karimnagar's new Collectorate, District Collector Chitra Mishra instructed officials to ensure seamless coordination. Inspecting the helipad and Collectorate premises alongside Police Commissioner Gaush Alam, she warned that negligence from designated departments would face strict disciplinary action. PTC/KMN 6



**DE-NOVO VOTER LIST**: Jangaon Municipal Commissioner Rajasekhar Reddy announced the publication of a public notice for preparing the de-novo voter list for the Warangal-Khammam-Nalgonda Graduates' Constituency, setting November 1, 2026, as the qualifying date. Eligible graduates who completed their degree can register using Form-18 at designated locations until November 26. PTC/JGN 5

**MAHABUBABAD:** MLC Takkellapalli Ravinder Rao inaugurated the 70th School Games Federation district-level selection sports festival at NTR Stadium in Mahabubabad, organized by the state government and the district school education department. Highlighting sports' role in developing discipline and confidence in students, he encouraged enthusiastic participants to excel for higher-level selections. PTC/MBBD 5

**MULUGU:** The Medaram Pujaris (Vaddelu) Association officially announced the dates for the Sri Sammakka-Sarakka Mini Jatara in Tadvai mandal, Mulugu district, communicating the details to the Panchayat Raj and Women & Child Welfare Minister. The four-day festival will take place with grand rituals from February 17 to February 20, 2027. PTC/MLG 5

**SIRCILLA:** To mark World Heart Day, National Best Teacher awardee Sampath Kumar and biology expert Komuraiah created a massive 12x15-foot heart diagram at Dammannapeta Government School in Rajanna Sircilla. Using red and blue ribbons to represent arteries and veins, they demonstrated blood circulation, giving students a practical understanding of heart health. PTC/RS 5

**SCHOOLS:** Deputy Chief Minister Bhatti Vikramarka instructed engineering officials to expedite the construction of Young India Integrated Residential Schools. He mandated round-the-clock work, strict deadlines, weekly progress

reviews, and continuous CCTV monitoring. Officials confirmed rapid progress across 70 of the 87 sanctioned constituencies to ensure timely completion. Desk 5

**BJP VP:** Former MP and BJP State Vice President Dr. Boora Narsaiah Goud dismissed Congress's allegations against Chief Election Commissioner Gyanesh Kumar as pre-emptive excuses fearing defeat in upcoming state elections. He challenged Congress leaders to resign from governments they formed under the same CEC in Himachal Pradesh, Karnataka, Telangana, and Kerala before demanding his resignation. Desk 6



**BRS:** Rajanna Sircilla Mudiraj Welfare Association leaders met BRS Working President KTR at Telangana Bhavan. KTR congratulated them on the success of the recent Mudiraj Simhaganjana meeting and demanded CM Revanth Reddy fulfill the promise of shifting Mudirajs from BC-D to BC-A, assuring BRS support for their cause. Desk 4

**HEADLINES**

1. Deputy Chief Minister Bhatti Vikramarka led a Congress protest at BRK Bhavan demanding Chief Election Commissioner Gyanesh Kumar's resignation over vote theft allegations.
2. Telangana BJP condemned the Congress rally at Necklace Road as a sign of political bankruptcy and fear of defeat.
3. BRS Working President KTR met with affected farmers from Bahadurguda and accused Chief Minister Revanth Reddy of forcefully acquiring poor farmers' lands for the Bullet Train project.
4. Chief Minister A. Revanth Reddy congratulated Hyderabad shooter Esha Singh for securing a silver medal in the women's 25m pistol event at the 2026 Asian Games.
5. Telangana is experiencing temperatures three to four degrees above normal due to El Niño, and the meteorological department forecasting a further two-degree rise over the next two days.

**ORDER**

PROTEST - BHATTI –BJP CONDEMNS– BJP VP - DANAM NAGENDER – KTR – CONGRATS – EL NINO –

**BREAK**

TPCC – SCHOOLS – KRMB – SC MDR – SC MBBBS – BRS - KARIMNAGAR – JANGAON – MEDAK – YADADRI – SIRCILLA –

MULUGU – MAHABUBNAGAR – DE NOVO VOTER LIST – - OTHER ITEMS IF ANY…..